జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం, మార్చి 18, 2024 పేజీలు : 6

## సింగరేణిలో పర్యటించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ



గోదావరిఖని, మార్చి 17 (ప్రజా జ్యోతి) కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ విస్మిత తేజ్ సింగరేణిలో పర్యటించారు. ఆదివారం గోదావరిఖనికి వచ్చిన ఆమె కు ఏరియా బంగ్లాస్ ఏరియాలో ఘన స్వాగతం లభించింది. అనంతరం విస్మిత తేజ్ సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మిగతా 2లో..

## రంగు రాళ్లతో రాజ్యమేలుతున్న బడా వ్యాపారులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 17 (ప్రజా జ్యోతి)

**ప్రజలను నిస్సాయతను ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్న పంచాంగ గ్రహీతలు.. వాస్తు పండితులు**

**మూఢనమ్మకాలను అడ్డుపెట్టుకొని అమాయక ప్రజలను దోచుకుంటున్న బాబాలు, భూత వైద్యులు.**

**మూఢనమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.**



పంచాంగాలను నమ్మి పలువురు జ్యోతిష్యులు చెప్పిన పంచాంగం పేర్ల మీద చెప్పే రాశ్యాధిపతికి వచ్చే గ్రహానికి ,నక్షత్రానికి వచ్చే గ్రహానికి, నామధేయం పైన వచ్చే రాశ్యాధిపతికి వచ్చే గ్రహానికి, జ్యోతిష్యులు ఆయా రాళ్లను పెట్టుకోమని చెబుతారు. అయితే క్యారెట్ కు వందల్లో వచ్చే రాళ్లను, వేలల్లో, లక్షల్లో డబ్బులు దండుకొని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కొందరు జ్యోతిష్యులు అయితే వారి వారి ఇంటి వద్దనే రాళ్లను పెట్టుకొని అమ్ముతారు. దీనిలో భాగంగా కెంపు, ముత్యము, పగడము, పచ్చ, పుష్యరాగము, వజ్రము, గోమేధికము, వైడూర్యము, ఇంద్ర నీలము, రాళ్లను ఎక్కువ ధరలకు అమ్ముకొని అమాయక ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్నారని సమాచారం.అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు మిగతా 2లో..



## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఎవరూ ఆందోళన చెందవద్దని, ఏప్రిల్ 15 వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిన పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే సంబంధిత బూత్ లెవెల్ మిగతా 2లో..

## క్రొంగొత్త వాహనాలు యువత స్పీడు జోరు

- పట్టణాల్లో వాహనాలపై అధిక స్పీడ్ తో వెళ్తూ ప్రజలను భయోందలనకు గురి చేస్తున్నవైనం...
- సీసీ కెమెరాల నిఘా కరువు
- ఆడింది ఆటగా పాడింది పాటగా యువ లోకం
- పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : యువకులకు తల్లిదండ్రులు కొత్త కొత్త వాహనాలను కొనిచ్చి ప్రోత్సహించడంతో యువ లోకం, మైనర్ల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఈ మధ్యన లక్షల్లో లేటెస్ట్ మోడల్ లో వస్తున్న కొత్త వాహనాలను కొని యువకులు శరవేగంగా మిగతా 2లో..



## గత ఫలితాలు కార్యకర్తలను నిరాశకు గురిచేశాయి

### ముత్తారం మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

ముత్తారం మార్చి ,17 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో ఆదివారం రోజు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హాజరైనారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా మంథని నియోజకవర్గం ముత్తారం మండలం ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మిగతా 2లో..



## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి...

ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సి- విజిల్, 1950 నెంబర్, ఎన్జీఎస్పీకి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన అందిస్తామన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా, ప్రలోభపెట్టే విధంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్ లో కంప్లైంట్ ఇవ్వచ్చని, 100 నిమిషాల్లో కంప్లైంట్ ను పరిశీలించి, వెరిఫై చేసి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే విషయంలో జిల్లా సమీకృత కార్యాలయంలో డిపిఆర్ఓ నేతృతంలో ఏర్పాటైన ఎం సి ఎం సి కి సమాచార ఇవ్వాలని, దాని అనుమతితో పబ్లిష్ చేయించుకోవాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లపై కచ్చితంగా ముద్రించిన వారి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

**ఎస్పీ అఖిల్ మహాజన్**

అనంతరం అఖిల్ మహాజన్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. కేసులు అయితే వారి భవిష్యత్తు కూడా ఎంతో ఇబ్బంది అవుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రాజేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పర్యటించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ

మొదటిపేజీ తరువాయి...

ఎస్.బలరాం తో కలిసి జిడికే ఓసి 5 ఉపరితల గనిని సందర్శించి అక్కడ మొక్కలను నాటారు. క్వారీ వ్యూ పాయింట్ ను సందర్శించి ఉపరితల గనికి సంబందించిన మ్యాప్ ల ద్వారా క్వారి లోని అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో పని స్థలలలో జరుగుతున్న పనిని తెలుసుకున్నారు. భవిష్యత్ లో చేపట్టనున్న ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబందించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జీ.డి.కే 5 ఉపరితల గని క్వారి పని ప్రదేశాలకు కోల్ బెంచ్ లు, ఫైర్ ఫైటింగ్ విధానం పై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత కు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, కంపెనీలో చేపడుతున్న నూతన సాంకేతికత, రానున్న రోజులలో కంపెనీలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలు, తదితర విషయాలను అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే శ్రీనివాస్ , అర్ జి. 1 జీఎం చింతల శ్రీనివాస్ , అర్.జి.2 జీఎం ఎల్ .వి.సూర్యనారాయణ , ఆర్.జీ 3 జీ.ఎం ఎన్. సుధాకర రావు , ఏ.పీ. ఏ. జీ.ఎం కే.వెంకటేశ్వర్లు , ఎస్.ఓ.టు జీఎం రాం మోహన్ ,పి.ఓ చంద్ర శేఖర్,మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి పాల్గొన్నారు.

# క్రొంగొత్త వాహనాలు యువత స్పీడు జోరు

మొదటిపేజీ తరువాయి..

నడుపుతూ పట్టణాల్లో వెళ్తున్న వాహనదారులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పట్టణంలో రోడ్డుకు ఇరుపక్క స్తంభాలు ఉండటంతో ఆ సంభాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే స్పీడ్ గా వెళ్లే వాహనాల యువకులను పసిగట్టి వారికి జరిమానాలు విధించి కేసులు పెడితే ఏ కొంచమైనా మార్పు వస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు

**వివరాల్లోకి వెళితే**

**వాహనాలతో యువత స్పీడ్ జోరు**

గ్రామాల్లో పట్టణాల్లో ఎడతెరిపి లేకుండా యువ లోకం కొత్త వాహనాలతో అధిక స్పీడ్ తో వెళ్తూ మృత్యు ఒడిలోకి వెళుతున్నట్లు సమాచారం. పట్టణం రోడ్డు మధ్యలో యువకులు వాహనాలు నడుపుతున్నప్పుడు అటువైటుగా వచ్చే వాహనదారులు గుర్రై వాహనాలు వేసుకొని జారిపడి దెబ్బలు తగిలించుకున్నట్లు తెలుస్తుంది. అధికారులు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలతో వాహనాల స్పీడ్ ను చూసినట్లయితే వాహనాలపై వెళ్లే వారిని గమనించవచ్చు అని పలువురు అనుకుంటున్నారు. పట్టణాల్లో వాహనాలపై అధిక స్పీడ్ తో వెళ్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న యువలోకం పట్టణంలో యువకులు ఇటీవల కొత్త వాహనాలు రావడం మూలంగా వాటిని శరవేగంతో నడుపుతూ దూసుకుపోతూ పట్టణంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదేంటని అడిగేలోపే అక్కడి నుండి నేరుగా జారుకుంటున్నారు. అయితే అతి స్పీడుతో వస్తున్న తరుణంలో మహిళలు ప్రజలు పలు ఆందోళనకు గురవుతున్నారు. యువకులే కాకుండా మైనర్ పిల్లలు కూడా వాహనాలు నడిపిస్తూ జారిపడి కాళ్ళు చేతులు విరగొట్టుకుంటున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నప్పటికీ తల్లిదండ్రులు వారిని అదుపులోకి పెట్టుకోకపోవడం శోచనీయం

**పట్టణాల్లో సీసీ కెమెరాల నిఘా కరువు**

పట్టణాల్లో సిగ్నల్ ఏర్పాటు చేసినప్పటికీ ఆ సిగ్నల్ దాటే ఇంతవరకే స్పీడ్ తగ్గిస్తున్నారు అంతలోనే అదే స్పీడు అదే జోరు తో వాహనాలు నడిపి నడిపిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి పట్నంలోని పోలీస్ స్టేషన్ ముందు నుండి బస్సు డిపో వరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేసిన స్తంభాలకు సీసీ కెమెరాలు అమర్చినట్లయితే అతి స్పీడ్ గా నడిపే యువకులు పట్టుబడతారని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు సీసీ కెమెరాలో ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉందని ఉందంటున్నారు

**యువత స్పీడును ఆపి ప్రజల ప్రాణాలను కాపాడాలని పోలీసులకు ప్రజల విజ్ఞప్తి...**

పట్టణంలో రోజురోజుకు యువలోకం బైకుల పైన శరవేగంగా వెళుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు స్పందించి పట్టణంలో హైమస్ లైట్లు ఏర్పాటు చేసిన వాటికి స్తంభాలకు సిసి కెమెరాలను అమర్చినట్లయితే అధిక స్పీడ్ గా పోయే వారిని కట్టడి చేయడమే కాకుండా ప్రమాదాల నివారణ కూడా తగ్గించడం జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. పోలీస్ అధికారులు స్పందించి అతి స్పీడ్ గా నడిపించే వాహనాలను గుర్తించి అట్టి వారి డ్రైవింగ్ లైసెన్సులను బండి కాగితాలను తీసుకొని కేసులు పెడితే కొంతవరకైనా నివారణ జరుగుతుందని పోలీసులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గత ఫలితాలు కార్యకర్తలను నిరాశకు గురిచేశాయి

మొదటిపేజీ తరువాయి..

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురిచేసాయి అన్నారు. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే ప్రసక్తి లేదు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఇలాంటి ఎన్నో ఒడిదులుకలను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిన పార్టీ... ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్వహించినవి మనం వాటిని స్వాగతించాలి తెలంగాణ రాకముందు ఎలాంటి పరిస్థితి ఉన్నది కెసిఆర్ 10 సంవత్సరాల పాలన లో కెసిఆర్ చేసిన సంక్షేమం, అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిందో ప్రజలకు తెలుసు. తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారు అందరికీ తెలుసు సాగునీళ్లు ఉచిత కరెంటు ఆనాటి ముఖ్యమంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైంది. గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేయలేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, నీళ్ళు రైతులకు ఇచ్చింది అందించింది నిజం కాదా అని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడకుండా కాళేశ్వరం కేసీఆర్ అంటున్నారు. కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు.. కాంగ్రెస్ పార్టీ పాలన నీళ్లు ఎందుకు రావడం లేదు. సిఆర్ చేసినప్పుడు కనిపిస్తున్నాయి కానీ ఆస్తులు కనిపిస్త లేవు. కాంగ్రెస్ ఇచ్చిన ఆచరనకు యోగ్యం కానీ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి, మోసపోయి గోసపడుతున్నారు పార్లమెంట్ ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీ ఓటు వేస్తే మేము ఏం చేసినా నడుస్తుంది, మాకే ప్రజలు ఓటేశారు.. రేపు ఆరు హామీల విషయం లో ఎన్నికల తర్వాత అమలు చేసిన చేయకున్న మా ప్రభుత్వం నడుస్తుంది.. అని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం. కాంగ్రెస్ పార్టీ పాలనలో మళ్ళీ రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది. కాళేశ్వరం ప్రాజెక్టు భారీ వర్షాలకు వరదా ద్వారా ఒక పిల్లర్ కుంగిపోయింది... దానికి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అసత్య ప్రచారం. 30 సంవత్సరాల ఇలాంటి మచ్చలేని ప్రజానాయకంగా ప్రజల మధ్య ఉన్న నాయకున్ని సాధారణమైన మనిషిగా జీవితం ప్రారంభించి, ఈ స్థాయికి వచ్చాను.. నా కుటుంబమే సింగరేణి కుటుంబం.. అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కావచ్చు.... కాని గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే... ఈ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ తామే అభ్యర్థి గా పనిచేయాలి.. కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ పాలన కుటుంబ పాలన అన్నారు.. కానీ పెద్దపల్లి పార్లమెంటరీ లో చెన్నూర్, బెల్లంపల్లి, ఎమ్మెల్యేలు వారే, ఇప్పుడు ఎంపి టికెట్ వారి కొడుక్కి మీది కుటుంబ పాలన కాదా. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. పుట్ట మధూకర్ మాట్లాడుతూ రైతులు వేసినా పంటకు సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని అరోపించారు రైతులకు ఋణమాఫీ ఆశా జూపి మోసాల పునాదుల పైన పరిపాలనలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రభుత్వం లోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడు ఈ ఆరు అమలు గాని హామీలను ప్రచారం చేశారు. ఎన్నికల కోసమే బిసి కుల గణన అని తెర తీశారు కెసిఆర్ పై కోపం తో లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతుల పంటలకు సాగు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం అదికారులు విపలమయ్యారని అన్నదాతలు వేసినా పంటలకు సాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని పేర్కొన్నారు ప్రతి కార్యకర్త పేద్దపల్లి యంపిగా కొప్పుల ఈశ్వర్ ను గేలిపించడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి యంపిపి జక్కుల ముత్తయ్య వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు మండల మహిళ అద్యక్షురాలు పప్పు స్వరూప మాజీ యంపిపి అత్తే చంద్రమౌలి మాజి సర్పంచ్ ల పోరం అద్యక్షుడు నూనే కుమార్ మాజి సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజిరేడ్డి మాజి వైస్ చైర్మేన్ పోతుపేద్ది రమణ రేడ్డి యంపిటిసి రాగమల్ల పోశమ్మ ముత్తారం గ్రామ శాఖ అద్యక్షుడు అలువోజు రవిందర్ చల్ల సమ్మయ్య, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ కట్కూరి రాజిరెడ్డి, దాసరి దామోదర్, ఎర్రబెల్లి పాపారావు దాసరి రవీందర్, బి ఆర్ ఎస్ శాఖ గ్రామ అద్యక్షులు నాయకులు డైరేక్టర్ లు కార్యకర్తలు పాల్గోన్నారు.

# రంగు రాళ్లతో రాజ్యమేలుతున్న బడా వ్యాపారులు

మొదటిపేజీ తరువాయి..

చేసి వాటిని పరిశీలించి నట్లయితే అసలివి ఏవో, నకిలివి ఏవో ఏర్పడతాయని పలువురు ప్రజలు కోరుతున్నారు. కొందరైతే అసలు రాళ్లుగా పలు కంపెనీల పేరుతో తెల్లటి కవర్లలో పెట్టి అమ్ముతున్నట్టు తెలియ వచ్చింది. ఇకపోతే పంచాంగం మీద కొంత నమ్మకం పెట్టుకొని ఎంత డబ్బైనా పెట్టడానికి ప్రజలు ఆరాట పడుతున్నారనీ సమాచారం. నవరత్నాల సెట్ రూపంలో వ్యాపారులు డబ్బులు దండుకోవడంలో వారికి వారే సాటిగా పోటీపడుతున్నారు. రంగు రాళ్లు, అసలు రంగు రాళ్ళని వినియోగదారులకు రెండో రకం, మూడో రకం రాళ్ళను అమాయక ప్రజలకు అమ్మి అందిందంతా దోచుకుంటున్నారు. ప్రజలు వారి వారి ఇబ్బందులతో పంచాంగాలు చెప్పే జ్యోతిష్యులను సంప్రదించి వారు సిఫారసు చేసిన జాతి రత్నాలు పెట్టుకుంటే తలరాత మారుతుందని భ్రభలో పడి నకిలీరాళ్లను పెట్టుకొని పలు ఇబ్బందులు పాలవుతున్నారని తెలియ వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రంగు రాళ్లు అమ్మే వ్యాపారులపై త గు చర్యలు చేపట్టి అమాయక ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారుల పైన ఎంతయినా ఉందని కొందరు నష్టపోయిన ప్రజలు కోరుతున్నారు.

**మరీ వివరాల్లోకి వెళితే..**

**ప్రజల నిస్సాయతను ఆసరా చేసుకొని సొమ్ము చేసుకుంటున్న పంచాంగ గ్రహీతలు, వాస్తు పండితులు...**

ప్రజలు అప్పుడప్పుడు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గమనించిన పంచాంగం గ్రహీతలు, వాస్తు పండితులు, ఇబ్బందులకు గురవుతున్న ప్రజల వద్ద సులువుగా తమకు ఇష్టం వచ్చిన రీతిలో డబ్బులు దోచుకొని యదేచ్చగా కొనసాగుతున్నారు. పంచాంగ గ్రహీత లైతే డాక్టర్ల ఫీస్ కంటే కన్సల్టెంట్ ఫీజు 200 నుండి 500 వరకు తీసుకొని పంచాంగం చెప్పి రాళ్ళను అంటగట్టి మీరు బాగుపడతారని చెప్పి నమ్మ పలుకుతున్నారు. అంతేకాకుండా ఇక వాస్తు పండితులైతే చక్కగా ఉన్న ఇల్లును కూడా వాస్తుకు లేదంటూ ప్రజలను మభ్యపెట్టి డబ్బులు దోచుకుంటున్నట్లు సమాచారం. వారి నుంచి నిరుపేద ప్రజలను కాపాడవలసిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉందని ప్రజలు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు..



**మూఢనమ్మకాలను అడ్డుపెట్టుకొని అమాయక ప్రజలను దోచుకుంటున్న దొంగ బాబాలు,భూత వైద్యులు..**

ప్రజలు ఆరోగ్యాలు సరిగా లేక ఇబ్బందుల పాలై గుడిలో బాబాలను, భూతవైద్యులను కలవగా బాబాలైతే మీరు ఈ పూజలు చేస్తే బాగుపడతారంట పూజల పేరిట లక్షల్లో దోస్తున్నారని వారితో దగాపడ్డ అమాయక ప్రజలు తెలుపుతున్నారు.ఇదిలా ఉంటె భూత వైద్యులు అయితే చేతబడి చేశారంటూ మీ మీద ఉన్న దయ్యాన్ని వదిలించాలని కల్లబొల్లి మాటలు చెప్పి లక్షల్లో దోచుకుంటున్నట్లు సమాచారం..

**మూఢనమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని పలు గ్రామాల ప్రజలుకోరుకుంటున్నారు.**

మూఢనమ్మకాలతో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న దొంగ బాబాల భరతం పట్టాలని పలు గ్రామాల ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈతతంగాన్ని అధికారులు పసిగట్టి అమాయక ప్రజలు మూఢనమ్మకాల వైపు పోకుండా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన, అటు అధికారుల పైన ఎంతైనా ఉందని ప్రజలు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు.



## కరాటే ప్రతిభలో బెల్టులు సాధించిన విద్యార్థులు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : జె.కె.ఎ.ఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల ప్రధాన శిక్షకులు పి. వంశినాయుడు అధ్వర్యంలో బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం మెట్ పల్లి కుబ్సింగ్ కుంట పార్క్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, ఆల్ రౌండర్ గంగాధర్, శివ చేతుల మీదుగా కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన శిక్షకులు పి. వంశి నాయుడు, అల్ రౌండర్ గంగాధర్, శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల విగ్రహాలకు మూసుగును ఏర్పాటు చేసిన అధికారులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 17 ( ప్రజా జ్యోతి) : మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చినందున రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగును ఆదివారం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ, ప్రజల ఆస్తులకు సంబంధించిన గోడలపై వాల్ రైటింగ్ గాని వాల్ పోస్టర్ గాని, ఫెక్సీలు గాని, తీసివేయాలని మరియు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు పెట్టాలని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాల్ పోస్టర్స్ గాని వాల్ రైటింగ్ గాని ఫ్లెక్సీలు గాని అనుమతి లేకుండా పెట్టరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నరేష్, అశోక్, పరిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్లో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన దళిత బిడ్డ శ్రీజ



మంథని. మార్చి 17 (ప్రజా జ్యోతి) హిమాచల్ ప్రదేశ్ లో శనివారం జరిగిన ఖే లో ఇండియా ఉమెన్స్ వెయిట్ లిఫ్టింగ్ లీగ్ నేషనల్స్ లో తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన పులి శ్రీజ బంగారు పతకం సాధించారు. పులి బ్రహ్మం – లక్ష్మి ల కనిష్ట పుత్రిక శ్రీజ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మంథని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడాభిమానులు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు. శ్రీజ స్వగ్రామం గంగాపురిలో ఆనందోత్సవాలు వెల్లి విరిశాయి.




# కవిత సింపతి కోసం అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

**పార్లమెంట్ ఎన్నికల ఓటమి సెగతో బీజేపీ బీఆర్ఎస్ ఆడుతున్న ఆట**
**కవిత అరెస్ట్ ఎన్నికల డ్రామా**
**ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అఖిల్.**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఒక డ్రామా ఇది ముమ్మాటికి ఎన్నికల స్టంటే అని ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అఖిల్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు బిజెపి పార్టీ అవినీతిపై చర్యలు తీసుకున్నామన్న పేరు సంపాదించుకొని బిజెపి ఓట్లు పొందాలని ప్రయత్నం చేస్తున్నానని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉంటే అన్యాయంగా ఆడబిడ్డను అరెస్టు చేశారన్న సానుభూతితో ఓట్లు సంపాదించాలని టిఆర్ఎస్ పార్టీ చూస్తున్నదని రాజకీయంగా కాంగ్రెస్ ను దొంగ దెబ్బ కొట్టాలని బి ఆర్ ఎస్,బీజేపీ లు చూస్తున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు విన్నపం. విలేజ్ లలో ఉండే కార్యకర్తల నుండి పడితే గాంధీ భవన్లో ఉండే పెద్ద నాయకుల వరకు కవిత అరెస్ట్ పై ప్రెస్ మీట్ ల ద్వారా సోషల్ మీడియా ద్వారా కేవలం బీజేప, టిఆర్ఎస్ కలిసి ఆడుతున్న పెద్దా డ్రామా అని ప్రజలలోకి గట్టిగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. నిజంగా అరెస్ట్ చేసేది ఉంటే ఎప్పుడో చెయ్యాలి, అధి కూడా పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయంలో , రెండు పార్టీ లకు ఇన్ఫర్మేషన్ ఉందని, మన కాంగ్రెస్ పార్టీ 17 లేదా 14 సీట్లు గెలుస్తుంది అని అందుకే ఆ రెండు పార్టీల మధ్య రాజకీయ డ్రామా షురూ అయిందని పేర్కొన్నారు. మా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పైన, పాలన పైన దృష్టి పెట్టారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పూర్తిగా సంపూర్ణ మద్దతునిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతోగెలు పొందదం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మటన్ చికెన్ షాప్ లపై దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

**పలువురు వద్ద ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : మెట్పల్లి పట్టణంలో మటన్, చికెన్,ఫిష్ షాప్ లపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో మటన్ షాపులు చికెన్ షాపులు, ఫిష్ షాపులపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అపరిశుభ్ర ప్రదేశంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అనారోగ్య స్థితిలో ఉన్న మేకలను, గొర్రెలను, కోళ్లను, ఫిష్ లను కోసి అమ్మినచో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన మటన్, చికెన్, ఫిష్ లను అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులను హెచ్చరించారు. మటన్ చికెన్ ఫిష్ యజమానులు డిజిటల్ కాంటాను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడి నట్లయితే భారీగా జరిమానా విధిస్తామన్నారు. జూట్ బ్యాగులు వాడాలన్నారు. మటన్, చికెన్, ఫిష్ అమ్మే నిర్వాహకులు మంచి స్థలంలో పెట్టుకొని అమ్మాలని, డ్రైనేజీ నీరు దగ్గర పెట్టి అమ్మినట్లయితే చర్యలుతీసుకుంటామన్నారుప్రజలు కూడా ఇంటి వద్ద నుండి టిఫిన్ బాక్స్ తెచ్చుకోవాలని కోరారు. మటన్, చికెన్, ఫిష్ ల వేస్టేజ్ ను మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని పలువురికి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ముజీబ్, నరేష్, అశోక్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్సిఎల్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి

**ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టి యు)పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కృష్ణ**




గోదావరిఖని, మార్చి 17 (ప్రజా జ్యోతి) ఆర్ఎఫ్సిఎల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టి యు)పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఐ .కృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారంలో సుమారు మూడు సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని,కంపెనీలో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎరువుల ఉత్పత్తి చేస్తున్నారని, దేశంలోని రైతాంగానికి సప్లై చేస్తూ వందల కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారని, బ్యాగర్స్ అండ్ స్టిచ్చర్స్ కార్మికులకు ప్లాంట్ లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.ప్రభుత్వ జీవోల ప్రకారం కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదన్నారు. 26 రోజులు పని దొరకడం లేదని చేసిన పనికి సరైన వేతనాలు రావడం లేదని అవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఈ సమస్యలపై అనేకసార్లు కంపెనీ యాజమాన్యాలకు, కాంట్రాక్టర్లకు, లేబర్ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్స్ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్స్ ఈ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని ,కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలని ,కనీస వేతనాల జీవో లను మౌలిక సదుపాయాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం కాంట్రాక్టర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని కార్మికులు సమ్మె చేయడానికైన సిద్ధంగా ఉన్నారని, జరగబోయే పరిణామాలకు యాజ మాన్యం కాంట్రాక్టర్లే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఆర్ ఎఫ్ సి ఎల్. ఐ ఎఫ్ టి యు బ్రాంచి నాయకులు అయిత శ్రావణ్, పయ్యావుల శ్రీకాంత్, మల్యాల సతీష్, సారం సంజీవ్, ఆకుల రాకేష్, నల్గొండ సతీష్, వెంగళ శ్రీనివాస్, తాడూరు శ్రీకాంత్,వేణు,బైరీ రాకేష్,ఆకుల రమేష్,పల్లె శ్రావణ్,మారం తిరుపతి పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు ఎసిడి ఎఫ్ నిధుల మంజూరు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ మండల గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు మెట్ పల్లి పట్టణానికి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 50 లక్షల 8000, ఇందులోభాగంగా మండలంలో 20,80,000 మంజూరు అయినట్లు కాంగ్రెసు నాయకులు తెలిపారు., ఇట్టి నిధులతో పట్టణంలో ఎక్కడైతే నీటి సమస్య ఉందో, అదేవిధంగా గ్రామాలలో నీటి సమస్య నివారణకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు ల కృషితో ఇట్టి డబ్బులు మంజూరు అయ్యాయన్నారు., మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా మండలంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి మండలానికి కోటి 18 లక్షల రూపాయలు మంజూరైనవని, పని నడుస్తుందని తెలిపారు, మెట్ పల్లి మండలంలో గ్రామాల వారిగా వైఎస్ఆర్ తండాకు రెండు లక్షల 50 వేలు, మెట్ల చిట్టాపూర్ కు రెండు లక్షలు, రంగారావుపేటకు రెండు లక్షల 50 వేలు, పార్టీ మీది తండాకు 1,90,000, సత్తక్కపల్లి 1,80,000, వెల్లుల్ల 1,00,000, ఆత్మ నగర్ 2,00,000, ఆత్మకూర్ 3 లక్షల 50 వేలు, బండలింగాపూర్ లక్ష యాభై వేలు, చర్ల కొండాపూర్ 1,80,000, కెసిఆర్ తండా 1,60,000, వేంపేట 1,00,000, మంజూరయ్యాయి అని తెలిపారు. ఇట్టి నిధులకు కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు, కృష్ణ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ నెంబర్లు మార్గం గంగాధర్, పన్నాల మాధవ రెడ్డి, మైనార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఏ ముఖిమ్, దాసరి నరేష్ , షేక్ మహమ్మద్, జలాల రాజగోపాల్, బుర మహేందర్, గోపిడి అక్కపల్లి, పుల్లూరి వెంకటేష్,నాయిని సురేష్, తదితరులుపాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు
# రాకపోకలకు తీవ్ర అంతరాయం



మంథని మార్చి 17 (ప్రజా జ్యోతి) మంథని – ముత్తారం ప్రధాన రహదారి గుమ్మనూరు సమీపంలో ప్రధాన రహదారికి అడ్డంగా చెట్టు విరిగిపడిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. రోడ్డు పక్కన గల చెట్టుకు నిప్పు అంటుకొని విరిగిపడిపోయినట్లు తెలుస్తున్నది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ ఎస్సీ బిఎస్సి కమిషన్ మెంబర్ కు అభినందనలు



గోదావరిఖని, మార్చి 17 (ప్రజా జ్యోతి) జాతీయ ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యులుగా ఎన్నికైన నియమితులైన వడ్డేపల్లి రామచందర్ కు బిజెపి సురేళ్లు అభినందనలు తెలిపారు. అధికారిక సమావేశ కార్యక్రమానికి గోదావరిఖని కి వచ్చిన ఆయనను ఆదివారం ఎన్ టి పి సి గెస్ట్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా రామ్చందర్ కు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు జ్ఞాపక బహుకరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి తడగొండ నరసయ్య బిజెపి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్ కార్పొరేషన్ కార్యదర్శి గుర్రాల సందీప్ కుమార్ దళిత మోర్చా కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గోషిక రమేష్ భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పల్లికొండ నర్సింగ్ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జూల విజయ్ మేకల సదానందం మాజీ బీసీ మోర్చా కార్పొరేషన్ అధ్యక్షులు చుక్కల రాములయ్య దళిత మోర్చా కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బీమా సుధీర్ ఈదునూరి సాగర్ అంబటి సతీష్ పాల్గొన్నారు.

# రాజన్నకు జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ ప్రత్యేక పూజలు

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్ర, శోచనీయం

**జేడి సుమన్,హైకోర్టు న్యాయవాది.**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 17 ( ప్రజా జ్యోతి) : రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిందనీ హై కోర్టు న్యాయవాది జేడీ సుమన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ పై విచారణ జరుగుతున్న క్రమంలో ఈడి అరెస్టు చేయడం, పైగా వారెంట్ లేకుండా కవితని ఎలా అరెస్ట్ చేస్తారని ఆయన మండిపడ్డారు. 2004 నుంచి 2014 మధ్య సిబిఐ సంస్థ 72 మంది పొలిటికల్ లీడర్ల పై విచారణ చేపడితే అందులో 43 మంది అంటే 54% ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు ఉన్నారు. అదే సంస్థ 2014 నుండి 2022 మధ్య పెట్టిన కేసుల్లో 95% విచారణలు కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల మీదనే జరిగాయి.అలాగే ఈడి సంస్థ కూడా 2014 కి ముందు వరకు ప్రతిపక్ష నాయకుల మీద పెట్టిన కేసులు 54% ఉంటే 2014 నుండి ఇప్పటివరకు అది 95% ఉంది అంటే కేవలం దేశంలో ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈడి సిబిఐ లను వాడుకుంటుంది అనడానికి నిజామాబాద్ మాజీ ఎంపి ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ నిదర్శనమని అన్నారు. అదాని,సుజన చౌదరి,సీఎం రమేష్,హిమంతు బిశ్వాస్ లకు సబంధించిన సిబిఐ ఈడి రైడ్స్ చేసినా కేసులు ఏమయ్యాయని ప్రశ్నించారు. బిజెపిలో చేరితే కోర్టుకు సంబంధం లేకుండా అన్ని కేసులు మాఫీ అయినట్టేనా అని విమర్శించారు.అలాగే దేశంలో ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పెంచి పోషించింది అని విజయ్ మాల్యా వివిధ బ్యాంక్ లలో 9000 కోట్ల రూపాయలు మోసం చేసి దేశం నుండి పారిపోయి విదేశాల్లో జల్సా జీవితాన్ని అనుభవిస్తున్నది బిజేపి అండతోని కాదా అని ప్రశ్నించారు. ఆయనకు కోర్టు ధిక్కరణ కేసులో కోర్టు నాలుగు నెలలు జైలు శిక్ష వేస్తే ఒక్కరోజు కూడా జైలులో లేడనీ గుర్తు చేశాడు. అలాగే ఐపీఎల్ స్కాం లో నిందితుడు లలిత్ మోడీ,వివిధ బ్యాంక్ లల్లో 14వేల కోట్ల రూపాయలు టోకరా వేసిన నీరవ్ మోడీలు బ్రిటన్ పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను మోడీ ప్రభుత్వం కట్టడి చేయలేదు విమర్శించారు.ఆర్థిక నేరగాళ్లు మాత్రమే కాకుండా ప్రస్తుత పార్లమెంట్ లో ఉన్న మన పార్లమెంట్ సభ్యులు 40% మంది అనగా దాదాపు 306 మంది సభ్యులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వాళ్ళలో 194 మంది మీద చాలా సీరియస్ కేసులు ఉన్నాయని వాళ్ళని ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు..ఈ మధ్య మోడీ పరివార్ సభ్యుడైన బ్రిష్ భూషణ్ శరణ్ సింగ్ మీడియా సాక్షిగా నేను ఒకరిని హత్య చేసిన అని చెప్పిన కూడా ఆయనకు శిక్ష లేదు,మెడల్స్ తో దేశానికి పేరు తీసుకు వచ్చిన మహిళ రేజ్లర్స్ బ్రీష్ భూషణ్ మమ్మలని వేధిస్తున్నారు అని చెప్పి నిరసనలు చేపట్టిన ఇప్పటి వరకు ఆయన కేసు నమోదు కాలేదు ఏ శిక్ష వేయలేదు.ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను,రాజకీయ నేరగల్లని ఎందరినో పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం పూర్తిగా నిరాధారమైన ఆరోపణలతో నిందలు వేసి కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగాఖండిస్తున్నాం.బేషరతుగా కవితను విడుదల చేయాలని ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యం కు మంచిది కాదని,దేశ ప్రజలకు వ్యవస్థల మీద చట్టాల మీద నమ్మకం పోతుంది అని అన్నారు.



# నేటి నుంచే టెన్త్ పరీక్షలు

**పరీక్ష సమయం తర్వాత 5 నిమిషాల వరకు విద్యార్థులకు అనుమతి**

**ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుంటే నెట్ నుంచి నేరుగా డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావాలి:ఎంఈఓ**

మంథని, మార్చి 17 (ప్రజా జ్యోతి) మంథని డివిజన్ కేంద్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. మంథని డివిజన్ కేంద్రంలో జెడ్పి హెచ్ఎస్ బాలికల పాఠశాలలో 179 మంది, గురుకుల రెసిడెన్షియల్ లో 220 మంది, ప్రభుత్వ హై స్కూల్ బాలురులో 117 మంది విద్యార్థులు, మొత్తం 516 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయనున్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వని పక్షంలో నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు: ఎంఈఓ దాసరి లక్ష్మి ప్రైవేట్ స్కూల్స్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదనే నెపంతో యాజమాన్యం హాల్ టికెట్ లు ఇవ్వని పక్షంలో నేరుగా నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని మండల ఎంఈఓ దాసరి లక్ష్మి తెలియజేశారు.

**ఐదు నిమిషాల వరకు అవకాశం**



పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పరీక్షల విభాగం స్పష్టం చేసింది.9: 30 పరీక్ష ప్రారంభమవుతుందని మరో ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. ఆ తర్వాత అనుమతించబోరని తెలిపింది.

# దుర్గం నగేష్ కు గోమాస పరామర్శ





జ్యోతినగర్, (ప్రజా జ్యోతి) మార్చి 17: స్థానిక ఎన్టిపిసి కృష్ణ నగర్ కి చెందిన సీనియర్ జర్నలిస్టు, సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఇటీవల రైలు ప్రమాదానికి గురై తన ఎడమ కాలును , కుడి కాలు బొటనవేలును కోల్పోయిన విషయం తెల్సిందే. ఈ మేరకు ఆదివారం నేతకాని మహర్ హక్కుల పరీక్షల సంఘం జాతీయ అధ్యక్షులు, పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఎన్టీపీసీ లోని నగేష్ నివాసానికి వెళ్లి నగేష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గం నగేష్ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ తుది సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా పేదలకు చేసే సేవలు అభినందనీయం అన్నారు. కరోనా కష్టకాలంలో చేసిన సేవలు మరువలేనివని అన్నారు, అలాంటి నగేష్ కు ఈ ప్రమాదం జరుగడం బాధాకరమన్నారు. నగేష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు అలీషా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, నాయకులు మాసాదే లక్ష్మీనారాయణ, దుర్గం ఎల్లయ్య, సోమయ్య, కామెర లక్ష్మణ్, జాడి బానయ్య చల్లూరి వినోద్ కుమార్, ప్రమోద్, ఆసం పెల్లి తిరుపతి, సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంత రావు, ముడిమడుగుల సురేష్, దుర్గం లింగయ్య, చీమల ఆనంద్, చంద్రగిరి శివప్రసాద్, పాగే శ్రీనివాస్, జాడి వెంకటేష్, రామటెంకి నరేష్, జిమ్మిడి శాంతి కుమార్ నేతకాని యూత్ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జె కుమార్, సంతోష్ , మహేష్, గోమాస కిరణ్, తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటిన అంబారీపేట

## పరిమళించిన మానవత్వం 'ఆత్మ'బంధువులై దహన సంస్కారాలు

కథలాపూర్, మార్చి 17(ప్రజాజ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన ఓ వికలాంగుడి దహన సంస్కారాలు చేయలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆ ఊరు తోడై నిలించింది. మానవత్వం ఉనికి కోల్పోతున్న పరిస్థితుల్లో గ్రామస్థులు, యువత పాడె మోసి, అంత్యక్రియలు చేయడం పట్ల సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కథలాపూర్ మండలం అంబారీపేట గ్రామానికి చెందిన మార్క చంద్రయ్య అనే వికలాంగుడు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అంతిమ సంస్కారాలు చేయలేని కటిక నిరుపేద స్థితిలో ఆ కుటుంబం ఉంది. దీంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఆ ఊరు గ్రామస్థులు, యువకులు ముందుకు వచ్చారు. గ్రామస్థులు, యంగిస్థాన్, విజేత యూత్ ఆధ్వర్యంలో కలిసి చందాలు పోగుచేశారు. మానవత్వంతో అంతిమ యాత్ర వీడ్కోలు పలికి దహన సంస్కారాలు నిర్వహించారు. అంతిమ యాత్రలో 'ఆత్మ'బంధువులై దహన సంస్కారాలు నిర్వహించిన గ్రామస్థులు, యువతను చుట్టూ ప్రక్కల గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.





## ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నాగయ్యపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు**

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షులు కచ్చు రశురాములు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఏనుగు మనోహర్ రెడ్డి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు,ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులు ఆయనపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ తంపుల సుమన్, టిఆర్ఎస్ యువ నాయకులు చెట్టిపల్లి నరేష్ పటేల్, చంద్రమౌళి, గోపు సంజీవ్, మ్యకల తిరుపతి, గుంట బాలయ్య, గ్రామ యువకులు గుంట శ్రీను, మ్యాకల నాగరాజు, అనీల్, రొండి నవీన్, శెట్టిపల్లి నాగయ్య, సాయిల పరశురాములు, గుంట శ్రీరామ్, వేణు, గ్రామ ప్రజలు గుంట మల్లయ్య, బండి శంకరయ్య, శెట్టిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో వికలాంగుల, వృద్ధుల శాఖ సంచాలకులు బొడ్ల శైలజ




వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, వృద్ధుల శాఖ సంచాలకులు బొడ్డ శైలజ దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరము నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు శేషవస్త్రం అందించి, లడ్డు ప్రసాదం అందజేశారు.

## బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాజన్నకు ప్రత్యేక పూజలు, కేక్ కట్ చేసి సంబరాలు**

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మనోహర్ రెడ్డి మిత్రమండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె ముక్కులు చెల్లించారు. మనోహర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం రాజన్న ఆలయం ముందు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దీవెనలు నేను మనోహర్ రెడ్డి పై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని, రాజకీయంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న మంచి మనసుతో స్పందించే వ్యక్తి ఏనుగు మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మిత్రమండలి సభ్యులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.



# తంగళ్ళపల్లి మాజీ ఉప సర్పంచ్ రిమాండ్

**సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): అక్రమంగా భూ కబ్జాలు చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్న తంగళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతిని ఆదివారం రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పెద్దురి తిరుపతి అనే వ్యక్తి పద్మ నగర్ గ్రామంలోని వేముల కనక నారాయణ, రాజ్య లక్ష్మి, గాజుల లతల యొక్క సర్వే నెంబర్ 247 లోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని, వారి భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయడానికి బాధితులను బెదిరింపులకు పాల్పడుతూ వారి వద్ద నుండి భారీగా డబ్బులు డిమాండ్ చేయగా, బాధితుల ఫిర్యాదు మేరకు తంగళపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు చేయగా గతంలోకూడా పెద్దూరి తిరుపతిపై అనేక క్రిమినల్, అక్రమ డబ్బు వసూళ్ల పాల్పడిన కేసుల్లో నిందితుడు కాగా, పెద్దూరి తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై, జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తిని ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో, డిఎస్పీ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయవచ్చని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.



# భూ విషయంలో బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

**వ్యక్తి అరెస్ట్, రిమాండ్ తరలింపు**
**వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి**

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): భూ విషయంలో బెదిరింపులకు పాల్పడ్డ సిరిసిల్లకు చెందిన రెడ్డవెని గోపి అనే వ్యక్తిని ఆదివారం రిమాండ్ చేసినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారము సిరిసిల్ల పట్టణానికి చెందిన రెడ్డవెని గోపి అనే వ్యక్తి పోతిరెకారి సాయిలు అనే వ్యక్తికి 2019 సంవత్సరంలో సంకెపల్లి శివారుల్లోని 43 గుంటల భూమిని అమ్ముతానని డబ్బులు తీసుకొని 23.1/2 గుంటల భూమిని మాత్రమే సాయిలుకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. మిగతా 19.1/2 గుంటలు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో, సాయిలు రెడ్డవెని గోపిని మిగిలిన భూమి రిజిస్ట్రేషన్ చేయాలని లేదా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడుగడం జరిగింది. దీంతో రెడ్డవెని గోపి సాయిలుపై బెదిరింపులకు పాల్పడగా, వేములవాడ పోలీస్ స్టేషన్ లో సాయి పిర్యాదు చేశాడు. దీనిపై వేములవాడ



పోలీసులు గోపిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ తెలిపారు. భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై, జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తిని ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో, డిఎస్పీ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయవచ్చని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

# మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ఆరెల్లి కిరణ్ గౌడ్?

మంథని, మార్చి 17 (ప్రజా జ్యోతి) పెద్దపెల్లి జిల్లాలోని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం చాలా మంది ఆశావాహులు పోటీ పడుతున్నారు. ఆశావాహుల జాబితాలో సూరయ్య పల్లె గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ యువ నాయకుడు ఆరెల్లి కిరణ్ గౌడ్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఆరెల్లి కిరణ్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం మొదటగా కార్ డ్రైవర్ గా తన జీవిత ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. కాంగ్రెస్ పార్టీలో చేరి సూరయ్యపల్లి గ్రామ వార్డు సభ్యుడుగా గెలుపొందినాడు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, సంవత్సరం నర తర్వాత డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ గా ఎన్నికైనాడు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా ఎన్నికైనాడు. పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్గా 2022 నుండి 2024 ఎన్నికల వరకు పనిచేశాడు. ప్రస్తుతం



మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్నాడు. అయితే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆశిస్తున్న వారిలో ఇద్దరు ఓసీలు ఇద్దరు బీసీల పేర్లు ప్రధానంగా వినిపిస్తు న్నాయి. అయితే ఐటి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మనసులో ఏముందో, ఎవరికి చైర్మన్ గిరి కట్టబెడతారో వేచి చూడాలి.

## డబల్ రోడ్డు నిర్మించి, సెంట్రింగ్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

**జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్**



వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన అయ్యోరుపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మించి, సెంట్రింగ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గ్రామాన్ని గత ప్రభుత్వం రోడ్ల విషయంలో పూర్తిగా విస్మరించిందని, వేములవాడ చుట్టుపక్కల కొనాయిపల్లి, నాంపల్లి రోడ్డు, శాత్రాజుపల్లి రోడ్డు బాగు చేసుకున్నారు కానీ అయ్యర్పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును గత ప్రభుత్వ పాలకులు చిన్నచూపు చూడడం వల్ల ఇక్కడున్న రైతాంగం, సామాన్య ప్రజానీకం, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు అధ్వాన స్థితిలో తయారైనందున నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ రోడ్డుపై దృష్టి కరించాలన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించి, సాధ్యమైనంత త్వరలో డబల్ రోడ్డు నిర్మించి, మధ్యలో సెంట్రింగ్ లైట్స్ సిస్టం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరి గ్రామస్తులు రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పరిధిలోని చంద్రంపేట 12వ వార్డు సీనియర్ నాయకులు, టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు సుంకోజు రాజు, రొడ్డ గోపాల్ రెడ్డిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలియజేశారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 200 యూనిటీ వరకు కరెంటు బిల్లు, 500 రూపాయలకు సిలిండర్, మహిళలకు ఉచితంగా బస్సు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు పథకాలను వంద రోజులలో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరూ అభివృద్ధి చెందుతారని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నూనె శ్రీనివాస్ కత్తెర పాక ఎల్లయ్య తడక వెంకటేశం మ్యాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు






## ఆర్ఎంపి, పిఎంపీల ప్రమాణ స్వీకారం

**ఆది శ్రీనివాస్, కెకె మహేందర్ రెడ్డి హాజరు**

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపి భవన్ లో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల పట్టణ ఆర్ఎంపి,పిఎంపి కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## డిఎస్పి రఘు చందర్ కు రాజన్న ప్రసాదం




వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ను ఆదివారం చందనం శ్రీనివాస్, జంగం విజయ్, ఉడుతల రాములు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బదిలీపై విచ్చేసిన డిఎస్పి రఘు చందర్ కు వారు రాజన్న ప్రసాదం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## మృతిని కుటుంబానికి చేయూత నిచ్చిన పాడి కౌశిక్ రెడ్డి సేవా సమితి



జమ్మికుంట, మార్చి17( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన నేరెళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పాడి కౌశిక్ రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు బోగం మురళి కలిసి పరామర్శించి, నేరేళ్ళ శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పాడి కౌశిక్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని అందజేశారు...భవిష్యత్ లో కూడా తమ వంతుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో నాయకుల గొట్టే శేఖర్, భోగం సంతోష్ , కాశమల్ల ప్రమోద్ కుమార్, గుడేపు కుమార్, జలపతి గౌడ్ పాల్గొన్నారు..

## డిజె సౌండ్ సిస్టం యజమానిపై కేసు నమోదు



జమ్మికుంట , మార్చి17( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ఓ పెళ్లిలో డిజె సౌండ్ సిస్టం పెట్టి అతిగా సౌండ్ సిస్టన్ని ఆపరేటివ్ చేస్తూ గ్రామ ప్రజలకు ఇబ్బంది గురి చేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనిగరపు శ్రీకాంత్, అంబాల వినయ్ అనే డీజే యజమానుల పై కేసు నమోదు చేసి డిజే బాక్స్ లను, ఆటో ట్రాలీ తో సహా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు.





# రెచ్చిపోతున్న మట్టి మాఫియా.... అంటి ముట్టని అధికారులు

- **పెద్దంపల్లి గ్రామ శివారు నుంచి తరలింపు**
- **అక్రమ సంపాదనకు తెరలేపిన జెసిబి, ట్రాక్టర్ ఓనర్లు**
- **అక్రమ సంపాదనలో అధికారుల వాటా ఎంత అని చర్చ**

జమ్మికుంట,మార్చి 17 ( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలో అక్రమ మట్టి దందా యదేచ్చగా కొనసాగుతుంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదయ వనరుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది..జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామ శివారులో గల సర్వే నంబర్ 1405 గల భూమిలో కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే మొరం మట్టి తవ్వేస్తున్నారు...ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టుగా అధికారులు వ్యవహరించడం పై పలు విమర్శలు జోరుగా వస్తున్నాయి..ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు మొరం మట్టికి వెయ్యి రూపాయల నుండి 1500 వరకు వసూలు చేసుకుంటున్నారు.లక్షల రూపాయల్లో అక్రమార్జన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.ఈ అక్రమ సంపాదనలో అధికారుల వాటా ఎంతని స్థానిక రైతులు,స్థానికులు చర్చించుకుంటున్నారు..

## కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి**
**సోషల్ మీడియా కొఆర్డినేటర్**
**గడ్డం మధుకర్ కు సూచన**



సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా రెండవ సారి ఎన్నికైన గడ్డం మధుకర్ (చోటు) ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిని మర్యాదా పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలను గడ్డం మధుకర్ శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు గడ్డం మధుకర్ కు సూచించారు.

## నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన మోలుగూరి సదయ్య



జమ్మికుంట, మార్చి17( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలని ఉద్దేశంతో అన్ని కులాల వారికి ఆర్థికంగా, విద్యాపరంగా, సాంఘిక పరంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం హర్షణీయమని జమ్మికుంట కాంగ్రెస్ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య అన్నారు..ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరిగారి ప్రీతంని హైదరాబాద్ లోని స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానం చేసి అభినందించారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా రాష్ట్రంలోని దళితులందరికీ ఆర్థికంగా, సాంఘికంగా, విద్యాపరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి కృషి చేయాలని మోలుగూరి సదయ్య విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ మార్చి 17(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చీకోడు,చిప్పలపల్లి, నామాపూర్,గోపాలపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వడగండ్ల వానలకు కొంతమేర పంటలు దెబ్బతిన్న వాటిని పరిశీలించి వారికి ప్రభుత్వం ద్వారా న్యాయం చేసేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి,ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు తాడేపల్లి కొమరయ్య,నామాపూర్, చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి, జంగబాపురెడ్డి,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,కరుణాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్,సత్యం గౌడ్, దశరథం,డాక్టర్ శ్రీను, చందు యాదవ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ముస్తాబాద్ మార్చి 17(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎన్నో ధర్నాలు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోపే యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రెసిడెంట్ శీల శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ కంతుల భాస్కర్,జిగిరి కుమార్,శీల ప్రశాంత్,కంతుల బాలయ్య,దగ్గు రాజు,జిగిరి చంద్రం,గంగాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ ని కలిసిన కాశెట్టి కుమార్



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కౌ ఫౌండేషన్ చైర్మన్, సామాజిక వేత్త కాశెట్టి కుమార్ కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 30న తన కుమారుడు క్రాంతి కిరణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను బండి సంజయ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల చంద్రయ్య, గాదె శ్రీను తదితరులు ఉన్నారు.